క్లుప్తంగా

పేద ముస్లింలకు సరుకుల పంపిణీ



జనగామ: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో గురువారం పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇమాంలు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ గ్రామంలో గురువారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడుగా జోగు బాబు, ఉపాధ్యక్షులుగా జోగు కుమార్, జోగు రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా యాసరపు నాగరాజు, సహాయ కార్యదర్శిగా జోగు యాకుబ్, కోశాధికారిగా సుద్దాల అనీల్‌కుమార్, అధికార ప్రతినిధిగా జోగు యాదగిరి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జోగు గట్టయ్య, యాకయ్య, కిష్టయ్య, రవి, చంద్రయ్య, రాజు పాల్గొన్నారు.

17న నిరుద్యోగ నిరాహార దీక్ష



పాలకుర్తి: ఈనెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ నిరాహార దీక్షకు ప్రజాసంఘాలు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్ టీపీ పాలకుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ విజయ్‌నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో టీ–సేవ్ లోగోను ఆయన ఆవిష్కరించారు. రాజునాయక్, భాస్కర్, సుమన్, వెంకటేష్,శ్రీనివాస్‌యాదవ్, నవీన్ పాల్గొన్నారు.

మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



జనగామ రూరల్: పట్టణంలోని చీటకోడూర్ రోడ్డులో ఏర్పాటు చేసే పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మోకు కనకారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ మన్సూరీకి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు బీరయ్య, శేఖర్, గణేష్, విష్ణు, మల్లయ్య, కనకచారి పాల్గొన్నారు.

జాఫర్‌గూడెంలో బలగం సినిమా ప్రదర్శన



రఘునాథపల్లి: పల్లెల్లో బలగం సినిమా ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మండలంలోని జాఫర్‌గూడెంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి బలగం సినిమా ప్రదర్శించారు. బలగం సినిమాను గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో వీక్షించారు. కుటుంబ బంధాలను చాటి చెప్పిన ఈ సినిమాను ఊరుమ్మడిగా చూసి తరించారు. ఈ సందర్భంగా వారాల రమేష్ మాట్లాడుతూ అనుబంధాలకు ప్రతీకంగా బలగం సినిమాను చిత్రీకరించారన్నారు. ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని ఆయన ఆకాక్షించారు.

మల్లంపల్లిలో విషాదఛాయలు



ప్రవీణ్ (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రవీణ్ (28) బుధవారం హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకోగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మల్లంపల్లికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌గా పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రవీణ్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అందరితో కలివిడిగా ఉండే ప్రవీణ్ మృతి పట్ల గ్రామస్తులు కన్నీరు పెట్టారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి ఘన నివాళులర్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నేడు(శుక్రవారం) హైదరాబాద్‌లో అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి తరలివెళ్లేందుకు స్థానిక బస్టాండ్ సమీపాన అంబేడ్కర్ సర్కిల్ వద్ద గురువారం నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సభాస్థలికి ఎమ్మెల్యే , బీఆర్‌ఎస్ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేడ్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, నిరుపేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, సింగపురం దయాకర్, మునిగెల రాజు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు ఆకుల కుమార్, కనకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇప్పించాలని ఆర్డీఓకు వినతి



ఆర్డీఓ కృష్ణవేణికి వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వం గతంలో తమకు అందించిన భూమిని ఇప్పించాలని కోరుతూ డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో స్థానిక దళిత కోళ్ల ఫారాల అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కృష్ణవేణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కలకోల యాదగిరి మాట్లాడుతూ ఘన్‌పూర్‌కు చెందిన 24 మంది నిరుపేద దళిత లబ్ధిదారులకు నిరుద్యోగభృతిపై కోళ్ల ఫారాలను మంజూరు చేస్తూ ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్ రోడ్డు సమీపాన 1985లో ప్రభుత్వం 14 ఎకరాల 35 గుంటల భూమిని కేటాయించిందన్నారు. అట్టి భూమిని షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ పేరిట పొందుపర్చారన్నారు. అయితే ప్రస్తుతం ధరణిలో సదరు భూమి దేవాలయ భూమిగా చూపబడుతుందని, ఈ విషయమై సానుకూలంగా స్పందించి గతంలో పహాణీలో ఉన్న విధంగా సరిచేయాలని కోరారు. 24 మంది పేద దళిత నిరుద్యోగ లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. సంఘం కార్యదర్శి సింగపురం మోహన్, ఉపాధ్యక్షులు జీడి ఎల్లస్వామి, చింత వెంకటస్వామి, సహాయ కార్యదర్శులు సీహెచ్.లక్ష్మీనారాయణ, మారపాక ప్రకాష్, ఆకోశాధికారి జీడి ఆనందం, ఉపాధ్యక్షులు ఎ.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను రక్షించాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

బచ్చన్నపేట: గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ స్థలాల్లో నాటిన మొక్కలకు నీరు పడుతూ వాటిని రక్షించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పల్లెప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. మొక్కల చుట్టూ ముళ్ల కంచెను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా నీరు పట్టాలన్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం ఆరబెట్టొద్దు



కొడకండ్ల: రైతులకు సూచనలిస్తున్న సీఐ

దేవరుప్పుల/కొడకండ్ల/పాలకుర్తిటౌన్ : రహదారులపై రైతులు వరిధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారకులుగా నిలువొద్దని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ సూచించారు. గురువారం పాలకుర్తి, దేవరుప్పుల మండలంలోని ధారావత్‌తండా, కొడకండ్ల మండల పరిధిలోని రహదారులపై ఇరువైపుల ధాన్యాన్ని ఆరబోసిన రైతులకు సీఐ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని రాశులుగా పోయడం వల్ల రోడ్డుపై ప్రయాణించే క్రమంలో వరిధాన్యంపై వాహనదారులు పడితే ఘోర రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, గతంలో ఈ రకంగా వరి ధాన్యాన్ని రోడ్డు మీద ఆరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురి ప్రాణాలు పోయాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించి రహదారులపై రైతులు ధాన్యం ఆరబోస్తే చట్టపరంగా చర్యలు అనివార్యమన్నారు. ఆయన వెంట ఎస్సైలు మునావత్ రమేష్‌నాయక్, కొమురెల్లి, సిబ్బంది ఉన్నారు.

నిరుద్యోగ మార్చ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



తరిగొప్పుల: వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



నర్మెట: కరపత్రాలు అందజేస్తున్న నాయకులు



పాలకుర్తిటౌన్: రాజీవ్ చౌరస్తాలో..

నర్మెట/తరిగొప్పుల/పాలకుర్తి టౌన్: వరంగల్‌లో శనివారం తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌ను యువత విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రాల్లో గురువారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం యువతకు కరపత్రాలను అందజేశారు. నాయకులు బల్లా శ్రీనివాస్, దరావత్ రాజు నారాయణ, కొర్ర సాయినాథ్, జహంగీర్, ఆంజనేయులు, ప్రభాకర్, నాగేష్, బైకాని రంజిత్, ఆవుల శ్రీనివాస్, పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్‌రెడ్డి, దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, దుబ్బా రాజశేఖర్, శ్రీమాన్, కోటేశ్వర్‌రావు, పులిగిల్ల ఉపేందర్, నవీన్‌రెడ్డి, రవిమార్, నిరజన్‌రెడ్డి, దుంపల సంపత్, సోమేశ్వర్ గుజ్జుల నారాయణ, పబ్బోజు రాంబ్రహ్మాచారి, ఎర్రవెల్లి ప్రతాప్, శ్రీనివాస్, కొన్నె రాజు, పోషయ్య ,వెంకటేష్, రాజు నాయక్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

జనగామ: హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల15, 16వ తేదీల్లో నిర్వహించే టీపీఆర్‌పీఏ రాష్ట్ర ఐదో మహాసభలను జయప్రదం చేయాలని సరాబు వీరన్నతో పాటు జనగామ, కొడకండ్ల, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి యూనిట్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాసభలకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

నేటినుంచి 18వరకు జార్జిరెడ్డి వర్ధంతి సభలు

విద్యారణ్యపురి: ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతి సభలను ఈనెల 14నుంచి 18వరకు నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి తెలిపారు. ఈమేరకు సంబంధిత వాల్‌పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీలో గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యలతోపాటు సామాజిక సమస్యలు, అన్యాయాలపై పోరాడిన జార్జిరెడ్డిని మతన్మోద శక్తులు హతమార్చాయని గుర్తుచేశారు. జార్జిరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పోరాడాలని సూచించారు. వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ బాధ్యులు శ్రవణ్, పవన్, కృష్ణ, రాజు, స్వప్న, వంశీ, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న సతీష్

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీలో ఉండి అధికార పార్టీకి కోవర్టుగా పనిచేసి ప్రస్తుతం బీజేపీలోకి వెళ్లిన ఏలిటి మహేష్‌రెడ్డి.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి లాంటి కాంగ్రెస్ పార్టీ ద్రోహులు రేవంత్‌రెడ్డిని బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విమర్శలు పునరావృతమైతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కోరుకొప్పుల మధుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నమిండ్ల శ్రీనివాస్, ఏలియా, శ్రీనివాస్, వెంకటస్వామి, శేఖర్, పాషా పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని నిరసన



రైతు వేదిక వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

చిల్పూరు: పంటనష్ట పరిహారం చెల్లించాలని లింగంపల్లి రైతులు గురువారం సర్పంచ్ ఏదునూరి రవీందర్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో రైతు వేదికవద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తోడు వడగళ్ల వానతో 2500 ఎకరాల్లో పంటలు నష్ట పోయామన్నారు. ఎమ్మెల్యే రాజయ్య స్వయంగా పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారని తెలిపారు. కానీ అధికారులు సర్వే చేసి పంపిన పరిహారం లిస్టులో అసలైన రైతుల పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేపట్టి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని కోరారు. రైతులు రచ్చ రవీందర్, సమ్మక్క చైర్మన్ మోతె శ్రీనివాస్, డిష్ శ్రీను, సంగోజు రవీంద్రచారి, అర్కాల రవి, వెంకటేశ్వర్లు, కార్తీక్, కంకటి రాజు, గొడుగు సంపత్, మోతె మల్లయ్య, భూక్య లాలుతోపాటు రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన



లింగాలఘణపురం: అవగాహన కల్పిస్తున్న ఆయుష్ వైద్యాధికారి అరుణ



జఫర్‌గఢ్: కస్తూర్బాలో హెల్త్ కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యులు

లింగాలఘణపురం: విద్యార్థులు మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని నవాబుపేట ఆయుర్వేద వైద్యాధికారి ఎస్పీ అరుణ కోరారు. గురువారం మండలంలోని నవాబుపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం, యోగాసనాలతో జ్ఞాపకశక్తి, బలమైన కండరాలు పెరుగుతాయని సూచించారు. ఈ సందర్భంగా 105 మంది విద్యార్థులకు హెల్త్‌కిట్ రాగి లడ్డూలను అందజేశారు. హెడ్మాస్టర్ ఆనంద్‌కుమార్, ఫార్మసిస్టు అంజలీదేవి, ఉపాధ్యాయ బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఉచిత వైద్య శిబిరం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలతో పాటు ఆయుర్వేదానికసంబంధించిన మెడికల్ కిట్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత సమస్యను నివారించేందుకు హెల్త్ కిట్లను అందజేశామన్నారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

29,30న రజక వృత్తిదారుల సంఘం మహాసభలు



నర్మెట: కరపత్రాలు విడుదల చేస్తున్న రజకులు

నర్మెట/రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో ఈనెల 29, 30న తలపెట్టిన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం కరపత్రాలు విడుదల చేసి వారు మాట్లాడారు. రజక బంధు ఏర్పాటుతోపాటు రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని, వృత్తిదారులకు రూ. 5 లక్షల రుణ సదుపాయం కల్పించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎదునూరి గట్టేశం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, వెంకటేశ్వర్లు, సారయ్య, నరసింహులు, రమేష్‌ఏదునూరి మదార్, పెంబ్జాపురం అంజయ్య, మేడిపల్లి వెంకటేశ్వర్లు, మరికుక్కలసారయ్య, నరసింహులు, రమేష్, సర్పంచ్ యాదగిరి, సంధ్యారాణికిరణ్, ఉమారాణి పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

- వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాంరెడ్డి



పార్టీలో చేరిన మహిళలతో రాంరెడ్డి తదితరులు

జనగామ: మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను సీఎం కేసీఆర్ లక్షలకోట్ల అప్పుల ఊబిలో ముంచాడని వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం అప్పగించే సమయంలో తెలంగాణ రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉందని, కేసీ ఆర్ తన పాలనతో ప్రతి వ్యక్తికి రూ.లక్ష అప్పు మిగి ల్చాడన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల్లో రూ.లక్షల కోట్లు మింగేశారని ఆరోపించారు. పేపర్ లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య మే కారణమని, టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను సస్పెండ్ చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టడంతో పాటు నష్టపోయిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశా రు. నిరుద్యోగుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈనెల 17న హైదరా బాద్ ఇందిరా పార్క్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వివిధ పార్టీల నుంచి మహిళలు వైఎస్సార్ టీపీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నగదు బదిలీ చేపట్టాలి



జనగామ రూరల్: గొర్రెలకు బదులు నగదు బదిలీ చేపట్టాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ ఏఓ, పశుసంవర్ధక శాఖ జేడీ మనోహర్ వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మేటి దేవేందర్, సహాయ కార్యదర్శి గుడెల్లి రాజు సిద్దయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన దొమ్మట జీవన్ (29) గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్ బీఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పెద్దగోని యాదగిరితో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు.

డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ నర్సయ్య

జనగామ రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను గురువారం పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో సోషల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నర్సయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ఏఓ సులేమాన్, అధ్యాపకులు రవిప్రసాద్, వెంకట్‌రెడ్డి, గాయత్రి, శైలజ, రాజేష్, శ్రీనివాస్, ఈశ్వర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు..

పట్టణంలోని సూర్యాపేట రోడ్డులోని ఎస్వీఆర్ పాఠశాలలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రావుల ఉపేందర్, కీర్తి వీరేందర్, నీలం స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయకపోతే సమ్మె తప్పదు



ఎంపీపీకి వినతిపత్రం సమర్పించిన కార్యదర్శులు

కొడకండ్ల: ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయకపోతే సమ్మెబాట పడతామని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరి సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి తండ అభిలాష్ తెలిపారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి, ఎంపీడీఓ సురేందర్‌నాయక్, ఎంపీఓ శ్రీనివాస్‌లకు వారు వినతిపత్రం సమర్పించారు. సంఘ ఉపాధ్యక్షులు ఎర్ర జ్యోతి, బయ్యన్న, కోశాధికారి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నిలువరించాలి



నిలిపివేసిన ఇసుక ట్రాక్టర్లు

దేవరుప్పుల: కోట్లాది రూపాయల టెండర్ల పనులకు ఇక్కడి ప్రకృతి వనరులైన ఇసుకను అక్రమంగా తరలించే చర్యలను ప్రభుత్వ యంత్రాంగం నిలువరించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వాగులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని అధికారులకు సమాచారం అందించగా నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణా చేయొద్దని రెవెన్యూ అధికారులు హెచ్చరించి వదిలేశారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్, మల్లేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.